# ధరణిపై అక్కసు

- పటేల్, పట్వారీ వ్యవస్థకు కాంగ్రెస్ బీజం
- అదే జరిగితే మళ్లీ లంచాల రాజ్యమే..
- రైతుల నోట్లో మట్టికొట్టేందుకు స్కెచ్
- భూములు లాక్కోవాలని కుట్ర
- కాంగ్రెస్ నేతల రైతన్న కన్నెర్ర



## ధరణితో దర్జాగా భూమి మార్పు



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ధరణి పోర్టల్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇటీవల మా కున్న భూమిని నా కుమారులు, భార్యకు మార్పిడి చేశాను. మీసేవలో స్లాట్ బుక్ చేసుకొని బుకింగ్ సమయానికి తాసీల్దార్ కార్యాలయానికి మాకుటుంబ సభ్యులు మొత్తం వెళ్లాం. త్వరగానే రిజిస్ట్రేషన్ పూర్తిచేసిన. రిజిస్ట్రేషన్ చేసిన వెనువెంటనే అక్కడే భూమి ఖాతాల నుంచి తొలగించి నేరుగా పాస్‌బుక్‌లోకి ఎవ్వరికీ వారికి మ్యుటేషన్ అయ్యింది. గతంలో రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేశాక ఆ పత్రాలతో రెవెన్యూ అధికారులను కలిసి ఇచ్చాక అది ఎప్పటికి మారుతుందో తెలియని పరిస్థితి ఉండేది. మ్యుటేషన్ కోసం కార్యాలయాల చుట్టు, అధికారుల చుట్టు తిరిగి చేయించుకోవాల్సిన పరిస్థితి ఉండేది. ధరణి రాకతో నేరుగా మార్పిడి జరుగుతుంది. ధరణి ద్వారానే భూమి మార్పిడి చేశాను. కేవలం పది, పదిహేను నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తయ్యింది. ఎవరికీ రూపాయి లంచం ఇవ్వకుండా పని జరిగిపోయింది.

**-శ్రీనివాసులు ప్రైవేట్ ఉద్యోగి, వనపర్తి**

## ధరణితో మా పొలం భద్రం



ధరణి పోర్టల్‌లో గుంట భూమి కూడా వేరే వారి పేరు మీద ఉండదు. గతంలో పట్వారీ వ్యవస్థలో ఎవరి భూమి ఎక్కడ ఉంటుందో, ఎ క్కువ, తక్కువలు ఉండేది. సీఎం కేసీఆర్ తెచ్చిన ధరణి పోర్టల్‌లో ఏ సర్వే నెంబర్‌లో ఎంత భూమి ఉందో కచ్చితంగా తెలుస్తుంది. ధరణి పోర్టల్‌లో పొలం రిజిస్ట్రేషన్ చేసుకున్న వెంటనే మా ఖాతాలో భూమి మార్పిడి అవు తుంది. గతంలో రోజుల తరబడి రెవెన్యూ కా ర్యాలయానికి తిరిగే వారం. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ కోసం మీ సేవలో స్లాట్ బుక్ చేసుకొని నిర్ణీత సమయానికి తాసీల్దార్ కార్యాలయానికి వెళ్తే 30నిమిషాల వ్యవధిలో రిజిస్ట్రేషన్ పూర్తవుతున్నది. అలాగే వెనువెంటనే మ్యుటేషన్ కూడా పూర్తి అవుతుంది. వారం, పదిరోజుల్లో పట్టాదారు పాసు పుస్తకం పోస్ట్ ద్వారా నేరుగా ఇంటికి వస్తుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దళారి వ్యవస్థను ప్రోత్సహించేందుకు కుట్రలు చేస్తుంది. రైతాంగం కాంగ్రెస్ వారి మాయ మాటలు నమ్మవద్దు.

**-పి.నర్సింహాగౌడ్, చర్లపల్లి, కొత్తకోట మండలం**

## అప్పట్లో వీఆర్‌ఏతో చాలా ఇబ్బందులు పడ్డాం..



తెలంగాణ రాక ముందుకు ఉన్న పట్వారీ వ్యవస్థతో మస్తు ఇబ్బందులు పడ్డాం. అప్పట్లో పహా ణీ కావాలంటే పట్వారీ దగ్గరికి వెళ్తే వారికి చేయి తడపందే వివరాలు ఇచ్చేవాళ్ళు కారు. చా లా మంది భూ రికార్డులు కావాలన్న, మ్యుటేషన్ చేయించాల న్నా ,పట్టా పాసుబుక్ కావాలన్నా తాసీల్దార్ ఆఫీస్ చుట్టూ కూలీ పనులు వదిలిపెట్టి తిరిగేవాళ్లు. పట్వారీ వ్యవస్థను తెలంగాణ ప్రభుత్వం రద్దు చేస్తున్నప్పుడు సామాన్య ప్రజలు వారికి మద్దతు ఇవ్వలేదు. ధరణి రాకముందు పైరవీకారుల చేతుల్లో రైతులు నిలువుగా నష్టపోయారు. పట్వారీ వ్యవస్థతో రైతులందరూ ఎన్నో పాట్లు పడ్డారు. కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తే ధరణి తీసివేసి కొత్త సాఫ్ట్‌వేరు తెచ్చి కౌలుదారు, పట్టదారు కాలమ్ పెట్టి భూములున్న రైతులను నట్టేట ముంచుతామంటున్నారు. ఇలా చేస్తే భూమి ఉన్న ఏరైతు తన భూమిని పడావు అయినపెట్టుకుంటాడు కానీ కౌలుకు మాత్రం ఇవ్వడు. కేసీఆర్ ధరణితో ఒక్క దగ్గరనే రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ వంటి చేసి సాయంత్రం వరకు పాసుబుక్ చేతికి ఇస్తున్నారు. రెవెన్యూ వ్యవస్థ గతంలో కంటే మార్పు వచ్చింది.

**- బాలయ్య రాజపేట, వనపర్తి జిల్లా**

## ధరణి వల్ల నష్టం లేదు..



సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వల్ల ఏమి నష్టం లేదు. మా గ్రామంలో ధరణి వల్ల ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కూడా తలెత్తలేదు. ధరణి ఉండడం వల్ల రైతుల వివరాలు అధికారులతో ఉంటాయని రైతులకు అందించే రైతుబంధు సహాయం అందుతుంది. ధరణి ఉండడం వల్లనే రైతుబీమా వస్తుంది. ఏ ఇబ్బందు లేకుండా భూమి రిజిస్ట్రేషన్లు అవుతున్నాయి. గతంలో భూమి సంబంధించిన పహాణి కావాలంటే తాసీల్దార్ కార్యాలయానికి వెళ్లి అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ధరణి వచ్చాక మీ సేవ కేంద్రానికి వెళ్లి రూ.10 చెల్లిస్తే ఆన్‌లైన్‌లో పహాణి అందజేస్తారు. ధరణి చాలా ఉపయోగాలు ఉన్నాయి. ధరణితో రిజిస్ట్రేషన్ త్వరగా అవుతది. మ్యుటేషన్ నిమిషాల వ్యవధిలో పూర్తవవుతుంది. దీంతో భూమి అమ్మినవారికి, కొన్నవారికి ఏసమస్య ఉండదు.

**-వెంకట్రాంరెడ్డి రైతుదొడగుంటపల్లి**

## పోర్టల్ తీసేస్తే దళారీ వ్యవస్థ వస్తుంది..



ధరణిలో లోటు పాట్లు ఉన్నాయని.. అధికారంలోకి వస్తే ఆ వ్యవస్థను రద్దు చేస్తామని, మళ్లీ పట్వారీ వ్యవస్థ తీసుకొస్తామని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారు. ఇది చూస్తే ఒక రైతుగా చాలా బాధ కలుగుతున్నది. ధరణి గురించి మాట్లాడే ముందు వారికి రైతు సమస్యలపై అవగాహన ఉండాలి. వారసత్వంగా వచ్చిన భూమిని పిల్లల పేరుపై రిజిస్ట్రేషన్ చేసుకోవాలాంటే ఎమ్మార్వో నుంచి మొదలు పెడితే, కావలికారు వరకు ముడుపులు ఇచ్చుకునే పరిస్థితి ఉండేది. ఒక రైతుగా సమస్యలను తెలుసుకున్న సీఎం కేసీఆర్ ఎంతో మంది మేధావులతో సమీక్షలు చేసి రైతుల ఇబ్బందులను తొలగించేందుకు ధరణి వ్యవస్థ తీసుకొచ్చారు. రైతులకు మేలు చేసిన ప్రభుత్వాన్ని ఎవరూ వదులుకోరు. ధరణి జోలికొస్తే రైతులు కాంగ్రెస్ నాయకులను తరమికొడతారు. గతంలో పడ్డ తిప్పలను ఇప్పటికీ మరిచిపోలేదు. కేవలం తమ పొట్టలు నింపుకునేందుకే ధరణి వ్యవస్థను రదు చేస్తామని కాంగ్రెస్ నేతలు మాట్లాడడడం సరికాదు.

**-వీ బాల్‌రెడ్డి రైతు మాస్తీపూర్ గ్రామం అమరచింత మండలం**

## 'ధరణి' ఉండాలి



తెలంగాణ ప్రభుత్వం ధరణి తీసుకోవడం వల్ల రైతులకు ఎంతో మేలు జరిగింది. గతంలో భూమి రిజిస్ట్రేషన్ చేసుకు న్న తర్వాత దాని అమలు కోసం వీఆర్వోల చుట్టూ తిరిగి రైతులు నానా ఇబ్బందులు పడేవారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వంలో అలాంటి పరిస్థితి లేదు. రిజిస్ట్రేషన్ ఒకే చోట దాని అమలు అదే రోజు పూర్తయి పాస్ బుక్కు రైతుల చేతిలో పెట్టి పంపిస్తున్నారు. వీఆర్‌వో వ్యవస్థ పోయి ధరణి రావడంతో రైతులు సంతోషంగా ఉన్నారు. ఒకప్పుడు భూమి హక్కుల మార్పిడి అంటే వీఆర్‌వోలకు డబ్బులు ఇస్తేనే అయ్యేది. భూమి కొనుగోలు చేసిన, వారసత్వ హక్కులను పొందాలన్నా సవాలక్ష అడ్డంకులు ఉండేవి. రిజిస్ట్రేషన్ ఆఫీస్ చుట్టూ తాసీల్దార్ ఆఫీస్ చుట్టూ తిరిగి వాళ్లు అడిగినంత డబ్బు చేతిలో పెట్టి పని కానిచ్చేవాళ్లం. ప్రస్తుతం ధరణి పోర్టల్ ప్రారంభించిన తర్వాత వీఆర్‌వో వ్యవస్థ దోపిడీ, రిజిస్ట్రేషన్ ఖర్చులు తగ్గి రైతులకు సులువుగా భూమి హక్కులను పొందుతున్నాడు. ధరణి పోర్టల్ ద్వారా పైరవీకారులను ఆశ్రయించకుండా నేరుగా రైతులు తాసీల్దార్ ఆఫీస్ లోనే రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకుని వెంటనే పాసుబుక్కు నకాలను తీసుకుంటున్నారు. ధరణి లేకపోతే రైతులు అవస్థలు పడాల్సి వచ్చేది. ధరణి తీసుకొచ్చి తెలంగాణ ప్రభుత్వంలోని సీఎం కేసీఆర్ రైతులను హరిగోసల నుంచి తప్పించిండు. ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత రిజిస్ట్రేషన్, పాసుబుక్ అమలు ప్రక్రియ అత్యంత సులభంగా ఒకే దగ్గర పూర్తవుతుంది. ధరణి పోర్టల్ తెచ్చిన సీఎం కేసీఆర్‌కు రైతులు రుణపడి ఉంటారు.

**- లక్ష్మీరెడ్డి రైతు కంబాళాపురం గ్రామం, శ్రీరంగాపురం మండలం**

## ధరణి లేకుంటే రైతులతో వడ్లు ఎలా కొంటారు...



ధరణి పోర్టల్ లేకపోతే రైతులు పండించిన ధాన్యాన్ని ఏ విధంగా కొనుగోలు చేస్తారు. ధరణి ఉన్నందు వల్ల రైతుల వివరాలన్ని తాసీల్దార్ కార్యాలయం, వ్యవసాయాధికారులతో ఉండడం వల్ల పండించిన ప్రతి గింజనూ కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. ధాన్యాన్ని సంబంధించిన డబ్బులను రైతుల అకౌంట్లలో జమ చేయడంతో పాటు రైతుబంధు, రైతుబీమా కూడా అందిస్తున్నారు. ధరణి లేకుంటే అన్నదాతలకు పెట్టుబడి సాయం రైతు బంధు ఎలా వేస్తారో అర్థం కావడంలేదు. ధరణి తీస్తే మళ్లీ పాతరోజులు వచ్చి పట్వారీ వ్యవస్థ మొదలవుతది. అలాంటి ధరణిని తీసేయ్యడమంటే రైతులను ముంచడమే కదా. ఏనాడు కూడా కాంగ్రెస్ వాళ్లకు రైతులమీద మంచి అభిప్రాయం లేదు. ఇప్పుడు కూడా రైతులకు మేలు చేసే ఆలోచన ఉంటే ధరణి తీసేస్తామని అనరు. వారు రైతు వ్యతిరేకులు.

**-కె.రవీందర్ రైతు, దొడగుంటపల్లి**